ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

## రేపే ఎంసెట్ ఫలితాలు

జేఎన్టీయూకే, ఏప్రిల్ 30: ఎంసెట్-2018 ప్రవేశ పరీక్ష ఫలితాలను మే 2న విజయవాడలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు విడుదల చేయనున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. అనంతరం విద్యార్థుల సెల్‌ఫోన్ నంబర్లకు ర్యాంకులను పంపిస్తామని పేర్కొన్నారు. ఎంసెట్ ఫలితాలను www.sche.ap.gov.-in/eamet, www.vidyavision.com,www.manabadi.com, www.manabadi.co.in, www.schools9.com వెబ్‌సైట్ ద్వారాకూడా పొందవచ్చునని సూచించారు.

## పీహెచ్‌డీలుగా ఆమోదం

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 30:**

పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు ఎ.రంగనాయకులు, కె.సుధారాణి సిద్ధాంత వ్యాసాలకు జేఎన్టీయూకే పీహెచ్‌డీలుగా ఆమోదముద్ర వేసినట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో వారికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డులు లభించాయన్నారు. రంగనాయకులు ప్రస్తుతం ప్రకాశం జిల్లా మార్కాపురంలోని కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్‌లోను, సుధారాణి హైదరాబాద్ బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్‌లో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.

ఈనాడు

## రేపు ఎంసెట్ ఫలితాలు

కాకినాడ, న్యూస్‌టుడే: ఏపీ ఎంసెట్ ఫలితాలు మే 2న(బుధవారం) మధ్యాహ్నం 12గంటలకు విజయవాడలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేస్తారని ఏపీ ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ సీహెచ్.సాయిబాబు సోమవారం కాకినాడలో తెలిపారు. ఫలితాలు విడుదలైన తర్వాత విద్యార్థులు దరఖాస్తులో పేర్కొన్న మొబైల్ నంబర్లకు ర్యాంకులను సంక్షిప్త సందేశాల ద్వారా పంపిస్తామని ఆయన చెప్పారు. ఎంసెట్ ఫలితాలను www.sche.ap.gov.in/eamcet, www.vidyavision.com, www.manabadi.com వెబ్‌సైట్‌ల ద్వారా పొందవచ్చని సాయిబాబు తెలిపారు.